క్లుప్తంగా

6న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

తాడికొండ: ఈనెల 6వ తేదీన తాడికొండ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ అత్తోట దీప్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ తాళ్ళ భాగ్యలక్ష్మి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఉదయం 11 గంటలకు జరగనున్న ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని ఎంపీటీసీలు, సర్పంచులతో పాటు మండల స్థాయి అధికారులు తమ తమ నివేదికలతో హాజరు కావాలన్నారు.

కరపత్రాలు ఆవిష్కరణ, పంపిణీ



తాడేపల్లిరూరల్: ఎంటీఎంసీ పరిధిలోని తాడేపల్లి నులకపేట సెంటర్ వద్ద గల ఆటో యూనియన్ కార్యాలయం వద్ద ప్రగతి శీల కార్మిక సమాఖ్య ఆధ్వర్యంలో అసంఘటిత కార్మికులైన అంగన్‌వాడీ, ఆశా, మున్సిపల్, సర్వశిక్షాభియాన్ ఉద్యోగులు చేస్తున్న న్యాయమైన పోరాటాన్ని సమర్థిస్తూ ప్రగతి శీల కార్మిక సమాఖ్య సంపూర్ణ మద్దతు తెలుపు ముద్రించిన కరపత్రాలను సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కొండారెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. మంగళగిరి ఏరియా ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ అధ్యక్షుడు ఎస్‌కే శ్రీను, ఆటో యూనియన్ కార్యకర్తలు సైదా, ఖాసిం, నజీర్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ




తాడేపల్లిరూరల్: దుగ్గిరాల మండల కేంద్రంలో మంగళవారం ఎంఈఓ -1 కె.శ్రీనివాసరావు, ఎంఈఓ-2 కె.లక్ష్మీ నారాయణలు ఎస్టీయూ క్యాలెండర్, డైరీలను సంఘం దుగ్గిరాల మండల అధ్యక్షుడు ఉన్నం ప్రసాద్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఉన్నం ప్రసాద్ మాట్లాడుతూ మండల పరిధిలోని సుమారు 350 క్యాలెండర్లు, 200 స్టిక్కర్లు, 10 డైరీలు సంఘ పక్షాన కొనుగోలు చేసి మండలం మొత్తం పంపిణీ చేస్తున్నామన్నారు. త్వరలో జిల్లా అధ్యక్షుడు దార్ల పెదబాబు ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమస్యలపై నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర కౌన్సిలర్లు కె.వి.సుబ్బారావు, జగన్మోహనరావు, బి.బ్రహ్మయ్య, రాంబాబు, రవీంద్రబాబు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మెప్మా కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



తాడేపల్లిరూరల్: మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని తాడేపల్లి మెప్మా రాష్ట్ర కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మెప్మా ఎండీ వి.విజయలక్ష్మి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేసి, ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. మహిళలు వారి సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు గంగులయ్య, ప్రధాన కార్యదర్శి డి.పెంచలయ్య, కోశాధికారి అప్పలనాయుడు, రాష్ట్ర కన్వీనర్ సయ్యద్, అహ్మద్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతలు పంపిణీ



అక్షింతలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ హరేరామ్

తెనాలిఅర్బన్: అయోధ్యలోని రామమందిరం నుంచి వచ్చిన అక్షింతలను మంగళవారం 35వ వార్డులో వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ గొడవర్తి శ్రీ సాయి హరేరామ్ ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ నెల 22న అయోధ్య రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠ రోజు ఆలయాల్లో పూజలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే సాయంత్రం ఆరు గంటలకు ఐదుదీపాలు వెలిగించి పండుగ చేసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ నగర కార్యదర్శి హనుమంత ప్రసాద్, లక్ష్మీనారాయణ, నటరాజ్, నాగార్జున, పవన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరి ఆరోగ్య రక్ష.. జగనన్న సురక్ష

- దోకిపర్రులో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం ప్రారంభం
- ఉచిత వైద్యసేవలపై ప్రజలు హర్షం



జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును పరిశీలిస్తున్న జెడ్పీటీసీ కందుల సిద్ధయ్య

మేడికొండూరు: మండల పరిధిలోని దోకిపర్రు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మంగళవారం జరిగింది. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు కందుల సిద్ధయ్య పాల్గొన్నారు. ప్రజల ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఉచితంగా వైద్యపరీక్షలు చేసి మందులు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్యంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చూపుతున్న శ్రద్ధకు కృతజ్ఞతలు తెలియజేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంను చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. శిబిరంలో అందిన వైద్య సేవలపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎంపీడీఓ ప్రభాకర్, తహసీల్దార్ శ్రీనివాసశర్మ, స్పెషల్ ఆఫీసర్ వీరాచారి, పంచాయతీ కార్యదర్శి బి.రమేష్, సొసైటీ చైర్మన్ పాములపాటి జయరావు, ఉడతా ప్రభాకరరావు, నాయకుడు బాజీ, యానిమేటర్లు ఉడతా భాగ్యలక్ష్మి, సర్పంచ్ కె.సాంబ్రాజ్యం, వైద్యులు, వైద్య సిబ్బంది, ప్రసన్న, శిరీష, గ్రామ సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సురక్ష క్యాంపులు ప్రారంభం..

తాడేపల్లిరూరల్: మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని పలు ప్రాంతాల్లో నేటినుంచి జగనన్న ఆరోగ్య సురక్ష - 2 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగపరచుకునే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని ఎంటీఎంసీ కమిషనర్ నిర్మల్ కుమార్ అన్నారు. మంగళవారం మంగళగిరి కార్పొరేషన్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆరోగ్య, ఇతర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 3వ తేదీ నుంచి 5 వరకు నగరపాలక సంస్థ పరిధిలోని పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీ, వైఎస్సార్ క్లినిక్‌లలో జగనన్న ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమంలో భాగంగా ప్రజల ఆరోగ్య పరిస్థితులపై సర్వే చేయాలన్నారు. అనంతరం హెల్త్ క్యాంపులను నిర్వహించి అవసరమైన వారికి తగిన పరీక్షలు చేసి చికిత్స నిర్వహించి, మందులు అందజేయాలన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనే చూడాలని అన్నారు. ఎంటీఎంసీ డీఈ కృష్ణారెడ్డి, ఎంపీహెచ్‌ఓ సీహెచ్ వెంకటేశ్వరరావు, మెడికల్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



అధికారులతో సమీక్షిస్తున్న ఎంటీఎంసీ కమిషనర్ నిర్మల్ కుమార్

విద్యార్థి దశ నుంచే ఆచరణాత్మక జ్ఞానం అవసరం

ప్రముఖ క్లినికల్ ఫార్మాసిస్ట్ ఎక్స్ అఫీషియో మెంబర్ మన్సిషా దోషి



ప్రసంగిస్తున్న మన్సిషా దోషి

తాడేపల్లిరూరల్: విద్యార్థి దశ నుంచే విద్యార్థులు ఆచరణాత్మక జ్ఞానం కలిగి ఉండాలని ప్రముఖ క్లినికల్ ఫార్మసిస్ట్ ఎక్స్ అఫీషియో మెంబర్, ఎఫ్ఐపీ (ఇంటర్నేషనల్ ఫార్మసీ ఫెడరేషన్) మన్సిషా దోషి అన్నారు. మంగళవారం మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామంలో ఉన్న నిర్మల ఫార్మసీ కళాశాలలో బ్రిడ్జింగ్ ది గ్యాప్ బిట్వీన్ అకాడమియా అండ్ ప్రాక్టీస్ అనే అంశంపై జరిగిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న సిద్ధాంత పరమైన జ్ఞానంతో ఉద్యోగాన్ని సాధించలేరని, ఒక వేళ సాధించినా ఎక్కువ కాలం ఆ ఉద్యోగాన్ని చేయలేరని అన్నారు. విద్యార్థులు ఆచరణాత్మకమైన నైపుణ్యం కలిగి ఉంటే ఎక్కడైనా ఉద్యోగం చేయగలరని అన్నారు. కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ సిస్టర్ జి.నిర్మల జ్యోతి, ప్రిన్సిపాల్ డాక్టర్ బి.పాముల రెడ్డి, రెగ్యులేటరీ ఎఫైర్ విభాగం అధిపతి డాక్టర్ ఎం.సుధీర్, సందీప్, ఒమన్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెత్త సేకరణకు కార్మికులు సహకరించాలి

మున్సిపల్ ఆరోగ్యాధికారిణి డాక్టర్ హెలెన్ నిర్మల



ఆరోగ్యాధికారి డాక్టర్ హెలెన్ నిర్మలతో మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

తెనాలిఅర్బన్: తెనాలి పట్టణంలో చెత్త సేకరణకు ఎటువంటి అవరోధాలు కలిగించకుండా కార్మికులందరూ సహకరించాలని మున్సిపల్ ఆరోగ్యాధికారిణి డాక్టర్ కె.హెలెన్ నిర్మల సూచించారు. పట్టణంలోని పలు వార్డుల్లో మంగళవారం ఉదయం జరుగుతున్న చెత్త సేకరణ పనులను సీఐటీయూ నాయకులు, కార్మికులు అడ్డుకున్నారు. రోజువారి కూలీలతో చెత్తసేకరణ జరపవద్దు అంటూ డిమాండ్ చేశారు. దీంతో డాక్టర్ హెలెన్ నిర్మల వారితో మాట్లాడి వారిని శాంతిపజేసే ప్రయత్నం చేశారు. బుధవారం నుంచి పట్టణంలో చెత్త సేకరణను నిలిపివేయాలని లేకుంటే అడ్డుకుంటామని కార్మికులు హెచ్చరించి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎటువంటి అవరోధాలు లేకుండా చెత్తసేకరణ జరుపుతున్నట్లు చెప్పారు. ప్రతి రోజు దినసరి కూలీలతో చెత్తసేకరణ జరుపుతున్నట్లు చెప్పారు. కార్మికులు కూడా అర్థం చేసుకోవాలన్నారు. ఆమె వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, మేస్త్రీలు ఉన్నారు.

ఓటరు తుది జాబితా సిద్ధం

- కమిషనర్ కీర్తి చేకూరి
- ఈనెల 22న విడుదల
- రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ కీర్తి చేకూరి

నెహ్రూనగర్: ఓటరు తుది జాబితా ఈనెల 22వ తేదీన విడుదల చేయనున్నట్లు నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్‌ఓ కీర్తి చేకూరి తెలిపారు. నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరి రివిజన్- 2024 పై ప్రత్యేక సమావేశం మంగళవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ తాజాగా విడుదల చేసిన రీ షెడ్యూల్ మేరకు డిసెంబర్ 9 వరకు అందిన ఫిర్యాదులు, అభ్యంతరాలను జనవరి 12 లోపు క్షేత్ర స్థాయి విచారణ చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ నెల 12 లోపు డ్రాఫ్ట్ రోల్‌పై అందిన ఫిర్యాదులు, అర్జీలను సమగ్రంగా పరిష్కారం చేయడానికి బీఎల్‌ఓలకు యాక్షన్ ప్లాన్ ఇచ్చామని పేర్కొన్నారు. నూతనంగా ఫారం-6 ద్వారా ఓటు దరఖాస్తు చేసే వారు సరైన ధ్రువ పత్రాలు ఇవ్వకుంటే చట్టపరమైన చర్యలకు బాధ్యులవుతారని హెచ్చరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశాల్లో అందించిన ఫిర్యాదులు, అర్జీలను క్రమ పద్ధతిలో రికార్డ్ చేసి, క్షేత్ర స్థాయి పరిశీలనకు బీఎల్‌ఓలకు పంపాలని ఆదేశించారు. పీఎస్ఈ (ఫొటో సిమిలర్ ఎంట్రీలు)/డీఎస్ఈ (డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీలు) ఉన్న ఓటర్లకు ఫార్మేట్-ఏ ద్వారా రిజిస్టర్ పోస్ట్ చేశామని, ఓటర్లు తమ ఓటు ఎక్కడ ఉంచాలో/తొలగించాలో కన్ఫర్మేషన్ లెటర్ ద్వారా తెలియజేయాలని సూచించారు. సమావేశంలో పశ్చిమ నియోజకవర్గ ఈఆర్‌ఓ, అదనపు కమిషనర్ కె.లక్ష్మీశివ జ్యోతి, ఏఈఆర్‌ఓ బి.శ్రీనివాసరావు, సూపరింటెండెంట్లు సాంబశివరావు, పద్మ, టీడీపీ, బీఎస్పీ, బీజేపీ, ఆమ్ ఆద్మీ, కాంగ్రెస్ నుంచి ఓంకార్, సిహెచ్.వాసు, ఆర్.భాస్కరరావు, సేవకుమార్, జాని బాషా తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సమైక్యత శిబిరానికి ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు



వలంటీర్లను అభినందిస్తున్న వీసీ ఆచార్య పి.రాజశేఖర్, రెక్టర్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరిధిలోని జాతీయ సేవా పథకం(ఎన్‌ఎస్‌ఎస్) వలంటీర్లు ఈనెల 5 నుంచి 11వ తేదీ వరకు అరుణాచల్‌ప్రదేశ్‌లోని ఈటా నగర్‌లో నిర్వహించనున్న జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొంటారని ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ డి.రవి శంకర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. ఈ శిబిరంలో 15 రాష్ట్రాల నుంచి వలంటీర్లు పాల్గొంటున్నట్లు చెప్పా రు. అందులో విద్య, సంస్కృతి సంప్రదాయాలు, ఆర్థిక, భాషా పరమైన అంశాల్లో పోటీపడతారని వివరించారు. శిబిరానికి హాజరయ్యే వర్సిటీ జట్టుకు ఎస్.కె. మొహమ్మద్ బాషా నాయకత్వం వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వలంటీర్లను ఏఎన్‌యూ వీసీ ఆచార్య పి.రాజశేఖర్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ సేవా పథకం ద్వారా విద్యార్థుల్లో చదువుతోపాటు సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన, ఆర్థిక, భాషా పరమైన అంశాలలో రాణించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ శిబిరానికి వలంటీర్లు ఎం. హజస, బి.ఐశ్వర్య, ఎం.శిరీష, పీవీఎస్ భార్గవి, బి.దేవిక, డి.సంతోష్ కుమార్, బి.మొహమ్మద్ హుస్సేన్, సిహెచ్.సాత్విక్, ఏ గణేష్, జి.వంశీ ఉన్నారు. ఈ సందర్భంగా రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ తదితరులు వలంటీర్లను అభినందించారు.

మృతి చెందిన గోవుకు అంత్యక్రియలు



తాడేపల్లిరూరల్: మంగళగిరి రూరల్ యర్రబాలెంలో సంచరించే ఓ గోవు మృతి చెందిన విషయం తెలుసుకున్న మంగళగిరి పట్టణానికి చెందిన ఖిద్మత్ టీమ్ సభ్యులు ఆ గోవుకు మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఖిద్మత్ టీమ్ కన్వీనర్ షఫీ మాట్లాడుతూ యర్రబాలెంలో సంచరించే గోవు ఆర్‌అండ్‌బీ రహదారి పక్కనే పాము కాటుకు గురై మృతి చెందిందని సమాచారం అందుకున్నామని, వెంటనే ప్రత్యేక వాహనంలో ఆ ప్రాంతానికి చేరుకుని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పొక్లెయిన్ సహాయంతో యర్రబాలెం చెరువు సమీపంలో ఖాళీ స్థలంలో గుంత తీయించి గోవుకు అంత్యక్రియలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీమ్ సభ్యులు సుబ్బులు (సుభాని), మూసా, సులేమాన్, బషీర్, జబీ, ఖాదర్ బాషా, కర్నాటి సత్యనారాయణ, ఎస్.నాగరాజు (ఇస్మాయిల్) తదితరులు పాల్గొన్నారు.

ఔట్‌సోర్సింగ్ కార్మికులపై కేసు నమోదు

తెనాలిరూరల్: పురపాలక సంఘంలో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పారిశుద్ధ్య కార్మికులిద్దరిపై కేసు నమోదైంది. ఔట్‌సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులు సమ్మె చేస్తున్న సంగతి తెలిసిందే. దీని కారణంగా రెగ్యులర్ కార్మికులతో పారిశుద్ధ్య నిర్వహణను అధికారులు చేపడుతున్నారు. రెగ్యులర్ కార్మికులను విధులకు వెళ్లనివ్వకుండా సమ్మెలో ఉన్న కార్మికులు అడ్డుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఔట్‌సోర్సింగ్ కార్మికులు ఇద్దరిపై మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసినట్టు మంగళవారం రాత్రి తెలిపారు.

విద్యార్థులకు వరం 'జగనన్న విద్యాజ్యోతి'



విద్యార్థులకు జగనన్న విద్యాజ్యోతి మెటీరియల్ అందజేసిన జెడ్పీటీసీ సభ్యురాలు కత్తిరేణమ్మ



జగనన్న విద్యాజ్యోతి స్టడీ మెటీరియల్‌ను అందజేస్తున్న హెచ్‌ఎం పూర్ణచంద్రశేఖర్‌రావు

- జెడ్పీటీసీ సభ్యురాలు కత్తిరేణమ్మ
- విద్యార్థులకు జగనన్న విద్యాజ్యోతి మెటీరియల్ పంపిణీ

ఫిరంగిపురం: పదోతరగతి విద్యార్థులకు జగనన్న విద్యాజ్యోతి మెటీరియల్ ఒక వరం వంటిదని జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ అన్నారు. మండలంలోని మునగపాడు జెడ్పీపాఠశాలలో మంగళవారం పదోతరగతి విద్యార్థులకు జగనన్న విద్యాజ్యోతి మెటీరియల్ పుస్తకాలు ఆమె పంపిణీ చేశారు. ఈసందర్భంగా కత్తిరేణమ్మ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన అనేక సౌకర్యాలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కల్పించారని చెప్పారు. కార్పొరేట్ స్థాయిలో పాఠశాలలు, విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు, బూట్లు, మధ్యాహ్న భోజనం, వారికి మంచిమార్కులు సాధించేందుకు అవసరమైన మెటీరియల్ వంటివి అందిస్తూ విద్యార్థులను ఎంతో ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు మెటీరియల్‌ను వినియోగించుకొని అత్యధిక మార్కులు సాధించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జగనన్న విద్యాజ్యోతి స్టడీ మెటీరియల్ పంపిణీ

తాడేపల్లిరూరల్: ఎంటీఎంసీ పరిధిలోని తాడేపల్లి రూరల్ పెనుమాక జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు జగనన్న విద్యాజ్యోతి స్టడీ మెటీరియల్‌ను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ చైర్మన్ షేక్ మహబూబ్ సుభాని మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న విద్యాజ్యోతి స్టడీ మెటీరియల్స్‌ను అందజేస్తున్నారని, విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. హెచ్‌ఎం పూర్ణచంద్రశేఖర్‌రావు, ఉపాధ్యాయులు రాధాకృష్ణ, సత్యనారాయణ, రాజు, జాకీర్ హుస్సేన్, వైఎస్సార్ సీపీ నాయకులు మేకా దామేష్ రెడ్డి, బొక్కా ప్రసన్న కుమార్, పేరెంట్స్ కమిటీ వైస్ చైర్‌పర్సన్ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాల సందర్శన



డ్రైవర్స్ కాలనీలో సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న దొంతిరెడ్డి వేమారెడ్డి

తాడేపల్లిరూరల్: మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని తాడేపల్లి పట్టణ పరిధిలో పలు సచివాలయాలను వైఎస్సార్ సీపీ ఎంటీఎంసీ అధ్యక్షుడు దొంతిరెడ్డి వేమారెడ్డి మంగళవారం సందర్శించి పలు సూచనలు, సలహాలు అందజేశారు. తాడేపల్లి పట్టణ పరిధిలోని కృష్ణనగర్, నులకపేట, డ్రైవర్స్ కాలనీలో గల సచివాలయాలను ఆయన సందర్శించి ప్రభుత్వ పథకాలను ప్రజలకు ఏ విధంగా చేరవేస్తున్నారు? అలాగే జగనన్న ఆరోగ్య సురక్ష-2పై ప్రజలకు ఏ విధంగా అవగాహన కల్పిస్తున్నారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దొంతిరెడ్డి రామకృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్ గోరెబాబు, మాచర్ల అబ్బు, స్నేహ సంధ్య, దర్శి విజయశ్రీ, వైఎస్సార్ సీపీ నాయకులు మేకా అంజిరెడ్డి, దర్శి రమేష్, యు.కళ్యాణ్, సుబ్బు, శ్రీనివాసరావు, మల్లేశ్వరరావు, తాతారావు, ఎలీషా, సుందరరావు, షఫీ, రాజారావు, నాని పాల్గొన్నారు.

ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకోండి

జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు



శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఏఓ వెంకటేశ్వర్లు

తెనాలిటౌన్: ప్రభుత్వం ద్వారా వచ్చే రాయితీలను ప్రతి రైతు అందుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి నున్న వెంకటేశ్వర్లు కోరారు. మార్కెట్ యార్డు ఆవరణలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో మంగళవారం తెనాలి, కొల్లిపర, దుగ్గిరాల మండలాల వ్యవసాయాధికారులు, వీఏఏ, వీహెచ్‌ఏ, ఎంపీఈవో, ఏఈవోలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. తెనాలి వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్.ఉషారాణి అధ్యక్షత వహించారు. శిక్షణలో డీఏవో మాట్లాడుతూ రైతు భరోసా, పీఎం కిసాన్, నష్ట పరిహారాలు ప్రతి రైతుకు రావాలన్నారు. రైతులు బ్యాంకు ఖాతానంబర్లు, ఆధార్‌కార్డులు, ఈ కేవైసీ, ఎన్‌పీసీజేలు తప్పనిసరిగా లింక్ చేయించుకోవాలన్నారు. ఏడీఏ ఉషారాణి మాట్లాడుతూ రబీ సీజన్‌లో సాగు చేస్తున్న ప్రతి పంటను రైతులు ఈ క్రాప్ బుకింగ్ చేయించుకునే విధంగా అధికారులు చూడాలని కోరారు. శిక్షణలో వ్యవసాయాధికారులు జి.ప్రేమ్‌సాగర్(తెనాలి), వెంకట్రావు(కొల్లిపర), శిరీష(దుగ్గిరాల), ఏఈవో, ఎంపీఈవో, వీఏఏ, వీహెచ్‌ఏలు పాల్గొన్నారు.

ఎరువులు, పురుగు మందుల డీలర్లకు అవగాహన సదస్సు..

సబ్ డివిజన్ పరిధిలోని తెనాలి, కొల్లిపర, దుగ్గిరాల మండలాల్లో ఎరువులు, పురుగు మందులు, విత్తనాల డీలర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో డీఏవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డీలర్లు చట్టానికి లోబడి వ్యాపారం చేయాలన్నారు. లైసెన్స్‌లో ఉన్న కండిషన్స్ తప్పనిసరిగా పాటించాలన్నారు. బిల్లు పుస్తకాలు, స్టాక్ బోర్డులు కచ్చితంగా ఉండాలన్నారు. నాణ్యత కలిగిన ఎరువులు, విత్తనాలను విక్రయించాలని సూచించారు. డీలర్లు ఆథరైజ్డ్ విత్తనాలు మాత్రమే అమ్మాలన్నారు. ఏడీఏ ఉషారాణి మాట్లాడుతూ చట్ట వ్యతిరేకంగా వ్యాపారం చేసినట్లయితే లైసెన్స్‌లు రద్దు చేయబడతాయన్నారు. తెనాలి ఏవో ప్రేమ్‌సాగర్ మాట్లాడుతూ డీలర్లు నాణ్యత కలిగిన కంపెనీల మందులు మాత్రమే అమ్మాలని, రైతులకు నష్టం కలిగే మందులు అమ్మకూడదని అన్నారు. కొల్లిపర ఏవో వెంకట్రావు మాట్లాడుతూ ఎరువుల అమ్మకంలో డీలర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. విత్తనాలు అమ్మే డీలర్లు స్థానిక ల్యాబ్‌లో పరీక్షలు చేయించి విక్రయించాలని సూచించారు. సదస్సులో దుగ్గిరాల ఏవో శిరీష, ఏఈవోలు, ఎంపీఈవోలు, పురుగు మందులు, విత్తనాలు, ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

రేవేంద్రపాడు విద్యార్థులకు సీబీఎస్ఈ జేడీ అభినందనలు



పుస్తక ప్రదర్శనలో పాల్గొన్న రేవేంద్రపాడు విద్యార్థులు, ఒకేషనల్ ట్రైనర్

తాడేపల్లిరూరల్: విజయవాడ పాలిటెక్నిక్ కాలేజీలో జరుగుతున్న 34వ పుస్తక ప్రదర్శనలో మంగళవారం దుగ్గిరాల మండల పరిధిలోని రేవేంద్రపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టుకు సీబీఎస్ఈ జాయింట్ డైరెక్టర్ అభినందలు దక్కాయి. పాఠశాల హెచ్‌ఎం పి.చంద్రశేఖరరావు మాట్లాడుతూ విజయవాడలో జరుగుతున్న 34వ పుస్తక ప్రదర్శనలో తమ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 9, 10 తరగతుల విద్యార్థులు ప్రదర్శించిన అప్పేరియల్ అండ్ మేడ్‌అప్ ప్రాజెక్ట్‌ను పరిశీలించిన సీబీఎస్ఈ జాయింట్ డైరెక్టర్ కృష్ణారెడ్డి అభినందించారని తెలిపారు. ఒకేషనల్ ట్రైనర్ వి.కాత్యాయని, లెర్నెట్ స్కిల్ కో-ఆర్డినేటర్లు బి.వి.మల్లికార్జునరావు, పి.నాగరాజు, కె.రమేష్, దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్ట్‌ను రూపొందించారని తెలిపారు.

చివరి పంట భూములకు నీరివ్వండి



ఇరిగేషన్ ఈఈ మల్లికార్జునతో మాట్లాడుతున్న రైతు సంఘ నాయకులు

తెనాలిటౌన్: కొమ్మమూరు కాల్వ చివరి పంట భూములకు సాగు నీరు ఇవ్వాలని కోరుతూ రైతు సంఘం నాయకులు మంగళవారం ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మల్లికార్జునకు వినతి పత్రం అందజేశారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ కాల్వ చివరి భూములు 20 వేల ఎకరాలకు రెండు తడులు నీరు ఇవ్వాలని, చిరుపొట్ట దశలో ఉన్న పంటను కాపాడాలని కోరారు. నీరు విడుదల చేయకపోతే పంట దెబ్బతింటుందని, దీనితో రైతులు ఆత్మహత్యలకు పాల్పడతారని చెప్పారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా కౌలు రైతు సంఘం కార్యదర్శి తూబాటి శ్రీకాంత్, పలువురు కౌలు రైతులు పాల్గొన్నారు.

GENERAL NOTICE

IN THE COURT OF THE HON' BLE SENIOR CIVIL JUDGE::MANGALAGIRI

I.P. No.19/2023

Between:
Mancharla Naga Venkata Anjaneyulu ... Petitioner
And
1) **Chillapalli Venkateswarlu,** S/o Ramulu, R/o.#5-488C, Opp. Raghavaya Cool Drinks Shop, Gajjulavari Street, Mangalagiri
2) **Vangara Nagarjuna,** S/o Venkateswara Rao R/o.5-182M, Weavers Colony, Mangalagiri
3) **The Official Receiver District Court Complex,** Nagarampalem, Guntur. ... Respondents

పై నెంబరు ఐ.పి.లోని పిటీషనర్ తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ ఈ నెంబరు ఐ.పి.ని దాఖలు చేయగా సదరు పిటీషన్‌పై ఎవరికైనా అభ్యంతరములు వుంటే తెలుపుకొన వలసినదిగా శ్రీకోర్టువారు జనరల్ నోటీసు నిమిత్తం ది.09-01-2024కి వాయిదా వేసినారు. కావున ఆరోజు ఉ॥ గం॥ 10.30 ని॥ లకు పై కోర్టువారి ఎదుట ఆక్షేపణలువున్నవారు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై తమకు గల ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 09-01-2024 Court: Mangalagiri

M. JOHN PETER, Advocate for Petitioner
Mangalagiri. Cell: 74162 56789